గ్రూప్-1 పరీక్షకు ఏర్పాట్లు

కలెక్టరేట్, ఏప్రిల్ 30: టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ పేర్కొన్నారు. మంగళవారం అన్ని జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 9న జరుగనున్న గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడు తూ, జిల్లాలో 20పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీవో శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

తాగిన మైకంలో హత్య

వేములవాడ, ఏప్రిల్ 30: తాగినమైకంలో జరిగిన గొడవలో వృద్ధుడిని దారుణంగా హత్య చేసిన ఘటన వేములవాడ పట్టణ శివారులో మంగళవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. చెక్కపల్లి రహదారిలో వేములవాడ రూరల్ ఎంపీపీ మల్లేశం వ్యవసాయ భూమిలో జూలపల్లి మండలం తెలుకుంటకు చెందిన మర్రిపల్లి రాజయ్య(64)తోపాటు మరొకరు అక్కడే ఉంటూ కూలీ చేస్తుంటారు. సోమవారం రాత్రి రాజయ్య మద్యం తాగాక తోటి కూలీని తిట్టగా, సదరు వ్యక్తి బలమైన ఆయుధంతో కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ నాగేంద్రాచారి, సీఐ వీరప్రసాద్, ఎస్ఐలు అంజయ్య, ఎల్లాగౌడ్ పరిశీలించారు. రాజయ్య కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సిరిసిల్ల టౌన్: వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

కోనరావుపేట: పల్లిమక్తలో ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

కారు జోరు

- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీదండు
- అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు భారీ మెజార్టీ అందించాలని పిలుపు

చందుర్తి: ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ

గంభీరావుపేట: ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కారు స్పీడ్‌ను పెంచింది. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలిపించేందుకు గులాబీదళం ముందుకుసాగుతున్నది. పల్లెపట్టణాల్లో గడపగడపకూ వెళ్లి కేసీఆర్ చేసిన అభివృద్ధిని కార్యకర్తలు వివరిస్తున్నారు. జిల్లా ప్రగతి ప్రదాత, మాజీ మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వంలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు.

కార్యకర్తల్లో జోష్ నింపిన రామన్న

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాపై ప్రత్యేక దృష్టిసారించారు. పార్టీ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపు కోసం నియోజకవర్గంలోని అన్ని మండలాల క్లస్టర్ వారీగా, వేములవాడలో నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహరావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. దీంతో కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

10న సిరిసిల్లలో కేసీఆర్ రోడ్ షో

ఈనెల 10న సిరిసిల్లలో కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓ వైపు ఇంటింటా ప్రచారం చేస్తూనే.. మరో వైపు కేసీఆర్ రోడ్‌షోపై విస్తృత ప్రచారం చేపట్టారు. రోడ్‌షోకు పెద్దఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. వినోద్ గెలుపే లక్ష్యంగా నాయకుల ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.

కూలీలను పలుకరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ...

కోనరావుపేట, ఏప్రిల్ 30: పల్లిమక్తలో బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ఉపాధిహామీ కూలీలకు వద్ద వెళ్లి ఓటు అభ్యర్థించారు. మార్పు అని కాంగ్రెస్‌కు ఓటేస్తే.. నట్టేట ముంచారని కూలీలు వాపోయారు. ఈ సారి వినోద్‌కుమార్‌కే మా మద్దతని తేల్చిచెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జిన్న అనిల్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే నిజామాబాద్, మామిడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

పనిచేసే నాయకుడినే గెలిపిద్దాం: కొండూరి

గంభీరావుపేట, ఏప్రిల్ 30: ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తి మాట్లాడే సత్తాతోపాటు పనిచేసే నాయకుడు బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. దమ్మన్నపేట, నాగంపేట, సముద్రలింగాపూర్, మల్లుపల్లి, పొన్నాలపల్లె గ్రామాల్లో మంగళవారం వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇక్కడ జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, హన్మంతరెడ్డి, గంధ్యాడపు రాజు, రామాంజగౌడ్, గడ్డి హరీశ్, దేవేంద్రం, చెవుల మల్లేశం, కామిడి సదాశివరెడ్డి, శేఖర్‌గౌడ్, ఎల్లాగౌడ్, గోపీనాయక్ ఉన్నారు.

సమగ్రాభివృద్ధి చేసుకుందాం

చందుర్తి, ఏప్రిల్ 30: వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని ఈ ప్రాంతాన్ని సమగ్రాభివృద్ధి చేసుకుందామని జడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ పిలుపునిచ్చారు. రామన్నపేట, తిమ్మాపూర్‌లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ చిలుక పెంటయ్య, డీ అంజయ్య, బత్తుల కమలాకర్, బైరగోని రమేశ్, అట్టపల్లి భూమయ్య, శంకర్, వెంకన్న, రమేశ్, అజయ్, నగేశ్, తిరుపతి, రాజన్న ఉన్నారు.

అఖండ మెజార్టీ అందించాలి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 30: చింతల్‌ఠాణా, రుద్రవరం, మారుపాక గ్రామాల్లో కరీంగనర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు అఖండ మెజార్టీ అందించాలని నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ ఎంపీటీసీ ఆర్‌సీరావు, నాయకులు బూర బాబు, హరికృష్ణ, శ్రీనివాస్, రాజు, తదితరులు ఉన్నారు.

మోసం చేసే పార్టీలకు కాలంచెల్లింది

బోయినపల్లి, ఏప్రిల్ 30: ప్రజలను మోసం చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందని మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత విమర్శించారు. మంగళవారం వెంకట్రావ్‌పల్లిలో బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ మాధవు, మాజీ సర్పంచ్ నందయ్య, నాయకులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 30: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో వినోద్‌కుమార్‌కు మద్దతుగా గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అదేవిధంగా పలు వార్డుల్లో కౌన్సిలర్లు ప్రచారం చేశారు.

వినోదన్ననే గెలిపించుకుందాం

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్30: కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీ గెలిపించుకుందామని ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. అదే విధంగా చిన్నలింగాపూర్, మండెపల్లి శివారులోని కేసీఆర్‌నగర్‌లో ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు పడిగెల రాజు, కోడం సంధ్యారాణి, సద్ది రోజా, కందుకూరి రామాగౌడ్, నేరెళ్ల అనిల్‌గౌడ్, క్యారం జగత్, తుమ్మ దేవేందర్, పర్కపల్లి తిరుపతి, తిరునహరి భానుమూర్తి, మహేశ్, సంతోష్, రంగు ప్రసాద్, మనోహర్, భిక్షపతి ఉన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, పెద్దూరు, రాజీవ్‌నగర్, సర్దాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పాతూరి రాజిరెడ్డి, పోచవేని సత్య, ఎల్లయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ జీల కిషన్ యాదవ్, నేతలు ఎరవెల్లి వెంకటరమణరావు, బూర తిరుపతి, నర్మెట ప్రభుదాస్, మేడుదల దేవయ్య, షేక్‌అలీ, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

వినోద్‌కుమార్‌కే పట్టంకట్టాలి

వీర్నపల్లి, ఏప్రిల్30: ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కే పట్టంకట్టాలని బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్ కంచర్లలోని ఒడ్డెరకాలనీలో ప్రచారం చేశారు. ఉపాధిహామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ నాయకులు ఎడ్ల సాగర్, బోయిని రవి, లింబాద్రి, రాజు, పరశురాములు, శ్రీను ఉన్నారు.

ముస్తాబాద్ మండలంలో..

ముస్తాబాద్, ఏప్రిల్ 30: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు, ఏనుగు విజయరామారావు, కొమ్ము బాలయ్య, చీటి వెంకటనర్సింగరావు, బొప్ప శ్రీధర్, బత్తుల అంజయ్య, యాదిమల్లేశ్‌యాదవ్, అక్కరాజు శ్రీనివాస్, గాడిచర్ల దేవయ్య, దమ్మ రవీందర్‌రెడ్డి, శాడ శ్రీనివాస్, కిషన్, కోలా పరశురాములు, తాటిపల్లి శంకర్, నవీన్, దేవయ్య ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట మండలంలో..

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 30: గుండారం, తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్, నాయకులు శంకర్‌నాయక్, నర్సింహారెడ్డి, పడిగెల రవీందర్, వరద బాబు ఉన్నారు.

బోయినపల్లి: వెంకట్రావ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత, నాయకులు

ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్: ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'పది' ఫలితాల్లో ప్రభంజనం

- రాష్ట్రంలో మూడో స్థానంలో రాజన్న సిరిసిల్ల
- జిల్లాలో 98.27శాతం ఉత్తీర్ణత

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కలిపి మొత్తం 6,470మంది విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు హాజరుకాగా, 6,358 మంది ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో 98.27 శాతంతో రాజన్న సిరిసిల్ల జిల్లా టాప్-3 సాధించగా, 111మంది విద్యార్థులు 10జీపీఏ సాధించారు. గతేడాది రాష్ట్రస్థాయిలో ఆరో స్థానంలో నిలిచిన జిల్లా, ఈ ఏడాది మూడు స్థానాలు ఎగబాకి మూడో స్థానంలో నిలువడంతో డీఈవో రమేశ్‌కుమార్, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

● జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు, కస్తూర్బాగాంధీ, గురుకులం పాఠశాలల విద్యార్థులు 10జీపీఏ సాధించారు. నెహ్రూనగర్, గీతానగర్, వెంకంపేట, అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల, విద్యార్థులు ప్రతిభ చూపి, గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించారు.

కోనరావుపేట, ఏప్రిల్ 30: మండలంలో 375మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 372మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 99.2శాతంతో విద్యార్థులు సత్తా చాటారు. మోడల్ స్కూల్‌కు చెందిన ఓగ్గు వైశాలి 9.8జీపీఏ, నిమ్మపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి భరత్ మండల టాపర్‌గా నిలిచారు. విద్యార్థులను ఏంఈవోరఘుపతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాగర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఇందిరా, హెచ్‌ఎంలు అభినందించారు.

రుద్రంగి, ఏప్రిల్ 30: రుద్రంగిలో 96శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. మండలంలో 184మంది పరీక్షలు రాయగా, 176మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థిని మనోజ్ఞ 9.8జీపీఏతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

ముస్తాబాద్, ఏప్రిల్ 30: మండల వ్యాప్తంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 99.79గా నమోదైంది. 537మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 535 మంది ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంపీడీవో భాస్కరశర్మ అభినందించారు.

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు సత్తాచాటారని ఎంఈవో దూస రఘుపతి తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అల్మాస్‌పూర్‌లో డీ రేఖ, నారాయణపూర్‌లో ఈ మనుశ్రీ, గొల్లపల్లిలో ఎం రిషిత, బొప్పాపూర్‌లో ఎస్ మధుర మీనాక్షి, వెంకటాపూర్‌లో ఏ శ్రీనిధి 9.8జీపీఏ సాధించారని చెప్పారు.

వేములవాడ రూరల్, ఏప్రిల్ 30: హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాలలో అన్నవేని హారికకు 9.7జీపీఏ, మరో తొమ్మిది మందికి 9జీపీఏ సాధించారు. అలాగే బాలరాజుపల్లిలోని జడ్పీహెచ్‌ఎస్‌లో మైలవరం హంసినికి 9.5 జీపీఏ, చీర్లవంచ జడ్పీహెచ్‌ఎస్‌లో గౌతమికి 9.7, రుద్రవరం జడ్పీహెచ్‌ఎస్‌లో జశ్వంత్‌కు 9.7, శైలజకు 9.7, కోనాయపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో గంగోత్రికి 9.3, శాత్రాజుపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో సమ్సన్‌కు 9.2, చెక్కపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో పొన్నం ఆదిత్య 9.2జీపీఏ సాధించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈవో బన్నాజీ అభినందించారు.

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 30: తంగళ్లపల్లి మండలంలో 641మంది విద్యార్థులకు గానూ 626 మంది పాస్ కాగా, 97.66శాతం ఉత్తీర్ణత నమోదైంది. నేరెళ్లలోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు హర్షిణి, హవిల, జాగృతి, జీవన, నేహ, ప్రవణి, మండెపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు సంతోష్, హర్షిత్, మైనార్టీ స్కూల్‌కు చెందిన నమిత, అక్షయ, రజశ్వని 10జీపీఏ సాధించగా, వీరిని ఎంఈవో రఘుపతి, హెచ్‌ఎంలు అభినందించారు.

చందుర్తి, ఏప్రిల్30: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో శ్రీనివాసదీక్షితులు తెలిపారు. 249మందికి గానూ 236 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 9.8జీపీఏతో మండల టాపర్‌గా, సెకండ్ ప్లేస్‌లో 9.5జీపీఏతో వట్టిమల్ల మనీచరణ్ నిలిచారు.

ఇల్లంతకుంట, ఏప్రిల్ 30: మండలంలో 407మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. రహీంఖాన్‌పేటలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఒట్ట మనోజ్, ముద్దాల అమూల్య, గొల్లకోమటి స్వాతి, గాదె పావని 10 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ మధుకర్ తెలిపారు. విద్యార్థులకు జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీని నమ్మే పరిస్థితి లేదు

దాచారంలో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 30: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. మంగళవారం ఆయన దాచారంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసీబర్ల తిరుపతి, నాయకులు పరశురాం, వాడె కాంతరెడ్డి, వాడె సంజీవరెడ్డి, నాగరాజు, రామచంద్రం, రమేశ్, రాజు, వెంకటేశ్, రాజు తదితరులు ఉన్నారు.

వినోద్‌కుమార్‌ను గెలిపించుకుందాం

వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న గూడూరి ప్రవీణ్, నాయకులు

వేములవాడ, ఏప్రిల్ 30: ఉద్యమకారుడిగా, విద్యావేత్తగా మన సమస్యలు తెలిసిన నాయకుడైన బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్ ఎంపీగా గెలిపించుకుందామని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎన్నికల ఇన్‌చార్జి గూడూరి ప్రవీణ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి కోరుట్ల బస్టాండ్, మల్లారం జంక్షన్ వరకు ప్రచారం చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, గోలి మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, కందుల క్రాంతికుమార్, మాదాడి గజానంద రావు, గన్నమనేని రామారావు, కుమ్మరి శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సత్యనారాయణరెడ్డి, లైసెట్టి మల్లేశం, దేవరాజు, చీటి రాధాకిషన్‌రావు, ప్రేమ్ చారి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నిందితుడికి ఐదేళ్ల జైలు

గాంధీ చౌక్, ఏప్రిల్ 30: ఒకరి మృతికి కారణమైన వ్యక్తికి ఐదేండ్ల జైలు శిక్షతోపాటు ₹2వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత మంగళవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన బొమ్మెర అంజయ్య ఇంటి ఎదుట రంగు నాగరాజు నివాసం ఉండేది. 27 జూలై 2020న నాగరాజు పెంపుడు కుక్క అంజయ్య ఇంటి ముందు మూత్రవిసర్జన చేయడంతో నాగరాజు అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో నాగరాజు ఆగ్రహించి అంజయ్యపై దాడి చేయగా, అతడు స్పృహ కోల్పోయాడు. అప్పటికే గుండెజబ్బుతో బాధపడుతున్న అంజయ్యను దవాఖానకు తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. అంజయ్య కుమారుడు బీంచంద్ ఠాణాలో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేశారు. సీఐ బన్సీలాల్ కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయగా, ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించారు. కోర్టు కానిస్టేబుళ్లు 13మంది సాక్ష్యులను ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువుకావడంతో నిందితుడికి శిక్ష విధించారు.

మల్లేశం మృతి తీరనిలోటు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): సీపీఐ నాయకుడిగా, కార్మిక పక్షపాతిగా హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు సామల మల్లేశం మరణం తీరని లోటని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల మల్లేశం మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన ఓదార్చారు. మల్లేశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, కార్యవర్గ సభ్యులు పంతం రవి, కడారి రాములు, సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, సోమ నాగరాజు, మీసం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

విధులు సక్రమంగా నిర్వర్తించాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 30: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సక్రమంగా విధులు నిర్వర్తించాలని వేములవాడ ఏఆర్వో, ఆర్డీవో రాజేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో జిల్లాలోని 35మంది మాస్టర్ ట్రైనర్లకు పలు సూచనలు చేశారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు నిర్వర్తించాల్సిన బాధ్యతలను వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ల సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, సీపీవో శ్రీనివాసచారి, మాస్టర్ ట్రైనర్ మహేందర్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు ఉన్నారు.

సెలవులు ముగిసేలోగా మరమ్మతులు చేయండి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 30: వేసవి సెలవులు ముగిసేలోగా అయా పాఠశాలల్లో మౌలిక వసతులు, మరమ్మతులు పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం ఆయన వట్టెంల, ఫాజుల్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్‌లోని మరమ్మతు పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. ఇక్కడ జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈవో రమేశ్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు.

ఆలయ పర్యవేక్షకుడి పదవీ విరమణ

వేములవాడ టౌన్, ఏప్రిల్ 30: రాజన్న ఆలయంలో ప్రసాదాల తయారీ విభాగంలో విధులు నిర్వర్తించిన రాజశేఖర్ మంగళవారం పదవీ విరమణ చేయగా, ఏఈవో ప్రతాప నవీన్ సన్మానించారు. పలు విభాగాల్లో పనిచేసిన రాజశేఖర్ దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

ధాన్యం కొనుగోళ్ల వివరాలు ఎంట్రీ చేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 30: కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీపై మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పౌర సరఫరాలశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, మేనేజర్ జితేంద్రప్రసాద్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమాదేవి ఉన్నారు.

Congrats Sweethearts as all of your hard work paid off... We are always with you laurelites for your future endeavours !
THE LAUREL HIGH SCHOOL
Day & Residential - Nursery to X (State Syllabus) Sapthagiri Colony, Karimnagar. Cell : 97048 02608
10 GPA

పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య : 70
9.8 GPA పైన సాధించిన విద్యార్థుల సంఖ్య : 20
9.0 GPA పైన సాధించిన విద్యార్థుల సంఖ్య : 41
Admissions are in progress for the academic year 2024-25
HOSTEL FACILITY AVAILABLE
BUS FACILITY IS AVAILABLE
సదా విద్యార్థి సేవలో...
B. Venkateshwar Rao, Correspondent
B. Manjula Rao, Principal
We have all the features of an Ideal School